## అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలి



**నెల్లూరు, ఆగష్టు 25, ప్రభాతవార్త- వైద్యం :** భక్తితో నిండిన ఈ కృష్ణాష్టమి పర్వదినం అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని, శ్రీకృష్ణుడి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమికి హిందూ సాంప్రదాయంలో ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంటుందన్నారు. ముఖ్యంగా ఈ పండుగ రోజున హిందువులంతా ఎంతో భక్తిశ్రద్దలతో ఉపవాసాలు పాటించడమే కాకుండా శ్రీకృష్ణుడి భజనల మధ్య ప్రత్యేకమైన పూజలు చేస్తారని చెప్పారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన పండుగ రోజున జీవితంలో అందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని, కృష్ణుడు నడిచిన మార్గంలోనే అదరూ ముందుకు సాగాలని మంత్రి నారాయణ పిలుపునిచ్చారు

## జిల్లా ప్రజలకు శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు



**నెల్లూరు రూరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు ఆకాంక్షించారు. సోమవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా జిల్లా ప్రజలకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. మనిషిని సరైన దారిలోకి మళ్లించి కార్యోన్ముఖుడిని చేయడమే శ్రీ కృష్ణ అవతార అంతరార్ధమని అన్నారు. భగవద్గీత బోధన మానవులకు ప్రేరణ కలిగించి కర్తవ్యాన్ని బోధించేదని పేర్కొన్నారు. మానవుడు ఎలా ఉండాలో శ్రీ రామ అవతారం వివరించగా మానవ జీవితానికి అర్ధం, పరమార్ధాన్ని శ్రీకృష్ణ అవతారం తెలియజేస్తుందని చెప్పారు. ప్రజలందరూ శ్రీ కృష్ణుడు చూపిన మార్గంలో పయనించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఎంసిఏ ఫలితాల్లో సత్తా చాటిన కృష్ణచైతన్య విద్యార్ధులు



**నెల్లూరు,ఆగస్టు25 ప్రభాతవార్త-విద్య :** విక్రమసింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన ఎంసిఏ మూడవ సెమిష్టర్ ఫలితాల్లో నగరంలోని స్దానిక కృష్ణచైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యార్ధులు యూనివర్శిటీ స్దాయిలో ప్రధమ ర్యాంకులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా స్దానిక కళాశాలలో ర్యాంకులు సాధించిన విద్యార్ధులకు అబినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాసంస్దల డెరెక్టర్లు ఆర్‌వి.కృష్ణారెడ్డి, పర్వతరెడ్డి రాణా ప్రమోద్‌రెడ్డిలు మాట్లాడుతు తమ విద్యార్ధులు ఆర్ నలుబోలు సుమ 635 మార్కులతో యూనివర్శిటీ ప్రధమస్దానం కైవశం చేసుకోవటం జరిగిందన్నారు. అలాగే జి.తేజస్విని 634మార్కులతో ద్వితీయ స్దానం,కె.చైతన్య628 మార్కులతో మూడవ స్దానాన్ని సాధించటం జరిగిందన్నారు. ఇటీవల విడుదలైన ఎంబిఏ ఫలితాల్లో మాదిరిగానే ఎంసిఏ విద్యార్ధులు కూడా యూనివర్శిటీ స్దాయిలో మూడు అత్యుత్తమరా ్యంకులు సాధించటం గర్వకారణమన్నారు. తమ విద్యాసంస్దల్లో విద్యార్ధులకు వారాంతపు పరీక్షలు, గెస్ట లెక్చరర్స్ టీచింగ్, గ్రూప్ డిస్కషన్స్, అత్యాదునిక క్లాస్ రూమ్స్, సెమినార్స్ వంటివి క్రమం తప్పకుండా నిర్వహించటం వలన ఇంతటి విజయాలు సాదించగలిగారని పేర్కొన్నారు. విద్యార్ధులకు విద్యతోపాటూ క్రీడల్లో కూడా ఉత్తమ శిక్షణ ఇచ్చి ప్రోత్సహింస్తున్నామన్నారు. ప్రాంగణ ఎంపికల ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం ర్యాంకర్లకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ మల్లిఖార్జునయ్య, అడి ్మన్‌డీన్ టి.జ్యోతి, ప్రిన్సిపాల్ పి.ప్రసాద్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు



**సంగం ఆగష్టు 25 ప్రభాతవార్త :** సంగం జాతీయ రహదారిపైన అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. పట్టుకున్న రేషన్ బియ్యం వాహనాన్ని స్టేషన్‌కి తరలించారు. ఈ వాహనంలో 60 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## త్రాగునీటి కోసం కావలి కాలువకు నీరు విడుదల



**సంగం ఆగష్టు 25 ప్రభాతవార్త :** సంగం బ్యారేజి నుండి ఇరిగేషన్ అధికారులు కావలి కాలువకు నీరు విడుదల చేశారు. కావలికి త్రాగునీటి కోసం 350 క్యూసిక్కుల వంతున నీటిని విడుదల చేశారు. అవసరాలకు అణుగుణంగా నీటిని విడుదల చేస్తున్నట్లు అదికారులు తెలిపారు.

## కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఘన సన్మానం





**కందుకూరు, ఆగష్టు 25, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలి వాహన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని శ్రీ జనార్దన స్వామి కళ్యాణ మండపంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును ఘనంగా సన్మానించారు. కందుకూరు నియోజకవర్గ చరిత్రలో రికార్డు మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా శాలివాహన సంఘం నాయకులు ఎమ్మెల్యేకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలు వెన్నుముకగా నిలిచారు. గతంలో స్వర్గీయ ఎన్టీఆర్, తర్వాత నారా చంద్రబాబునాయుడు బీసీలకు రాజకీయంగా అనేక అవకాశాలు కల్పించారు. చేతి వృత్తుల వారికి సబ్సిడీ రుణాలు అందించారు. బీసీలను అన్ని విధాలుగా ఆదుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీల కోసం కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన జగన్, సంక్షేమం కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. అందుకే బీసీలంతా ఐక్యమత్యంతో మొన్నటి ఎన్నికల్లో కూటమికి మద్దతు పలికారు. కందుకూరు నియోజకవర్గంలో నా గెలుపుకు సహకరించిన బీసీ సోదర సోదరీమణులు, ముఖ్యంగా కుమ్మర శాలివాహనులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో ఏర్పాటు చేయబోయే ఆంధ్రప్రదేశ్ శాలివాహన కార్పొరేషన్‌లో కందుకూరు నుంచి ఒకరికి డైరక్టర్‌గా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇంకా శాలివాహన ప్రముఖులకు సంబంధించి విగ్రహాల ఏర్పాటుకు సహకారం అందిస్తానని, కుమ్మర శాలివాహనులకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలాపురం భాస్కర శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అద్దంకి సుబ్బారావు, కందుకూరు పట్టణ కమిటీ గౌరవ అధ్యక్షులు కరేటి రామరాఘవులు, సలహాదారు కలిగివాయి మాల్యాద్రి, అధ్యక్షులు కలికివాయి కృష్ణ, ఉపాధ్యక్షులు ఆముదాలపల్లి మాల్యాద్రి, కార్యదర్శి అద్దంకి మాల్యాద్రి, సహాయ కార్యదర్శి చీర్లదిన్నె మాల్యాద్రి, కోశాధికారి ముసిలిమడుగు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## సోమశిల జలాశయమానికి 15వేల క్యూసెక్కుల వరద నీరు

**అనంతసాగరం, ఆగస్ట్25, ప్రభాత వార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఆదివారం సాయంత్రానికి 15.675 క్యూసెక్కుల వంతున వరదనీరు వచ్చి చేరుతుంది. దీంతో 31.413 టిఎంసిలకు నీటి మట్టం చేరుకుంది. జలాశయం నుంచి దిగువకు పెన్నా డెల్టాకు 550క్యూసెక్కుల కండలేరు వరదకాలువకు 2వేల క్యూసెక్కుల వంతున దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలో 91.975 అడుగుల మేర నీటి మట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## మహిళలను లక్షాధికారులు చేయడమే లక్ పతి దీదీ ప్రధాన లక్ష్యం

**డిఆర్డిఎ పీడీ సాంబశివారెడ్డి**
**మహారాష్ట్రలోని జలగాన్ నుంచి లక్ పతి దీదీ కార్యక్రమం ద్వారా మహిళలను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ**
**నెల్లూరు కలెక్టరేట్ నుంచి హాజరైన అధికారులు, మహిళలు**





**నెల్లూరు అర్బన్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** జిల్లాలోని స్వయం సహాయక సంఘాల్లోని 1.20 లక్షల మంది మహిళలను లక్షాధికారులుగా తయారు చేయడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లక్ పతి దీదీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మహారాష్ట్రలోని జలగాన్‌లో నిర్వహించిన లక్‌పతి దీదీ సమ్మేళన కార్యక్రమం ద్వారా దేశంలోని స్వయం సహాయక సంఘాల మహిళలనుద్దేశించి భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మాట్లాడుతూ దేశంలోని మూడు కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా తయారు చేయడమే సంకల్పంగా లక్ పతి దీదీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. భారతదేశం గర్వించేలా నారీ శక్తి ఆర్థిక పరిపుష్టికి అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నట్లు తన సందేశంలో ప్రధాన మంత్రి వివరించారు. మహిళలందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధి సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుండి డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి, స్వయం సహాయక సంఘాల మహిళలు వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఏ పిడి సాంబశివారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లాలోని పొదుపు సంఘాల్లోని 1.20 లక్షల మంది మహిళలను గుర్తించి వారికి అవసరమైన జీవనోపాధులను కల్పించి లక్షాధికారులను చేయాలనే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఇప్పటికే కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ ద్వారా మహిళల ఎంపికను పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పం మేరకు స్వయం సహాయక సంఘాల మహిళలకు వివిధ వ్యాపారాలకు అవసరమైన శిక్షణ, మార్కెటింగ్ సౌకర్యాలు, రుణ సదుపాయం కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు జిల్లాలో కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఏడాది లక్ష రూపాయిలకు పైగా ఆదాయాన్ని ఆర్జించి ఉపాధి అవకాశాలను విస్తరించడమే లక్ పతి దీదీ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ఆయన వివరించారు. అనంతరం జిల్లాలోని పొదుపు సంఘాల మహిళలకు ప్రశంసా పత్రాలను, 869 స్వయం సహాయక సంఘాలకు 105.75 కోట్ల లక్ పతి దీదీ బ్యాంకు రుణాల చెక్కు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా రూ. 7 కోట్ల ఉన్నతి రుణాలు, స్త్రీ నిధి ద్వారా రూ. 50 కోట్లకు సంబంధించిన బ్యాంకు చెక్కులను లబ్ధిఆరులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు శారమ్మ, ఏపిడి రాజు, ఏపిఎంలు, డిపిఎంలు, స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు పాల్గొన్నారు.



## రాజకీయ వైషమ్యాలతో వాటర్ ప్లాంట్ మూత

**గత రెండు నెలలుగా ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు**



**కోవూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో ప్రజలకు సురక్షితమైన నీరు అందించాలనే ఉద్దేశంతో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి నిధుల నుంచి రూ. 5 లక్షలు ఖర్చు పెట్టి గిరిజన కాలనీ ప్రాంతంలో అప్పటి ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. అయితే ఈ ప్లాంట్ ప్రారంభించినప్పటి నుంచి ఈ ప్రాంత వాసులకు సురక్షిత మంచినీరు అందుతూనే ఉంది. ఇటీవల ఎన్నికల్లో ప్రభుత్వాలు మారడంతో ఈ ప్లాంట్‌కు రాజకీయ రంగు పడింది. ఇప్పటివరకు ఈ ప్లాంట్‌ను ఒక వైసీపీ నేత పర్యవేక్షిస్తూ ఉన్నారు. ప్రభుత్వాలు మారడంతో రాజకీయ వైషమ్యాల కారణంగా ప్రస్తుత టీడీపీ నేతలు ఆ ప్లాంట్‌ను అర్ధాంతరంగా మూసి వేసేలా చర్యలు చేపట్టారు. గత రెండు నెలలుగా ఈ ప్రాంత వాసులు బయట ప్రాంతాల నుంచి 10 నుంచి 20 రూపాయలకు కొనుగోలు చేసి వాటర్ క్యాన్లు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ దుస్థితి ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో కాదు.. కోవూరు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోవూరు పంచాయతీ పరిధిలోని చెర్లో గాంధీ సంఘం గిరిజన కాలనీ ప్రాంతంలో చోటు చేసుకుంది. ఈ ప్రాంత వాసులు గత సంవత్సర కాలం పైగా ఈ వాటర్ ప్లాంట్ నీటికి అలవాటు పడిపోయారు. అయితే గత రెండు నెలలకు పైగా ఈ వాటర్ ప్లాంట్ మూత పడడంతో ఈ ప్రాంత వాసులు సురక్షిత మంచినీటి కోసం ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. కనీసం సంబంధిత అధికారులు కూడా ఈ విషయంలో ఎటువంటి స్పందన చూపకపోవడం ఈ ప్రాంత వాసులను కలిచివేసింది. దీంతో ఇటీవల జరిగిన గ్రామ సభకు వచ్చిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి పలువురు పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తీసుకొచ్చారు. కేవలం వైసీపీకి చెందిన వ్యక్తి ఈ ప్లాంట్‌ను నడుపుతున్నాడనే ఉద్దేశంతో ఈ ప్లాంట్‌ను ఆపడం ఎంతవరకు సబబని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ ఎన్నికల వరకే రాజకీయాలు అని ఎన్నికల తర్వాత ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. వెంటనే ఈ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అయినా కూడా ఇంతవరకు ఈ వాటర్ ప్లాంట్ ప్రారంభానికి నోచుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు సురక్షిత నీరు అందించే ఈ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

## కార్యకర్తల సంఖ్యని పెంచడమే లక్ష్యం



**నెల్లూరు, ఆగష్టు 25, ప్రభాతవార్త-వైద్యం :** భారతీయ జనతా పార్టీలో కార్యకర్తల సంఖ్యా బలాన్ని పెంచడమే లక్ష్యంగా పని చేస్తామని భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ తెలిపారు. ఆదివారం నగరంలోని రామ్మూర్తి నగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా షేక్ బాజీ విచ్చేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తల సంఖ్యాబలాన్ని పెంచేటువంటి కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని, దేశంలో దక్షిణాది రాష్ట్రాలలో బలమే లేదని చెప్పిన విపక్షాల మాటల్ని తిప్పికొడుతూ 2024లో చేసినటువంటి ఎన్నికల ప్రయోగం ఏ రకంగా విజయవంతం అయిందో ఎన్డీఏ కూటమి ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకునే విధంగా పరిపాలన ఇస్తుందో మనమందరం చూస్తున్నాం, గత పాలనలో ఏ విధంగా అవినీతి జరిగిందో సంక్షేమ పథకాలు ఏ విధంగా విస్మరించబడ్డాయో వాటిని కూడా విశదీకరించుకుంటూనే అటువంటి పరిస్థితులు రాకుండా ప్రజామోదమైనటువంటి పాలన అందించేటువంటి కార్యక్రమాల్లో ఈ రోజు ఎన్డీఏ యొక్క ప్రభుత్వం నడుస్తున్నటువంటి పరిస్థితి. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 16వ తేదీ వరకు మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తామని ఆత్మీయులతో దేశ అభివృద్ధి ఆకాంక్షించే వ్యక్తులతో కలుస్తామని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీకి మైనార్టీలు వ్యతిరేకం అని చెప్పినటువంటి పార్టీ విపక్షం ఈ నాటి ప్రతిపక్షం హోదా లేని పార్టీ వైసీపీ ఆలోచన ఏదైతే తిప్పికొట్టాం ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ దగ్గర నుంచి ఆధోని వరకు విశాఖపట్నం వరకు అనేక ప్రాంతాల్లో ఉన్నటువంటి మైనార్టీలు భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తు మీద ఓట్లు వేసి గెలిపించినటువంటి పరిస్థితి. ఈ రాష్ట్రంలో ఉన్న మైనార్టీలకు సమాజంలో ఉన్న మిగతా వర్గాలు అందరూ అభివృద్ధిని కోరుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కంఇకట్ల రాజేశ్వరి, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి భాషా, ఇతర మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు, వ్యాపారస్తులు ధైర్యంగా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకోండి !

**ఎటువంటి అధికార దాడులు లేకుండా చూస్తా !!**

**కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి**



**కావలి, ఆగస్టు 25 ప్రభాతవార్త :** ఆర్యవైశ్యులు, వ్యాపారస్తులు ధైర్యంగా, స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకోవాలని, ఎటువంటి అధికారుల దాడులు లేకుండా చేస్తానని హర్షధ్వానాల మధ్య కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్‌రెడ్డి -నారాయణ కళ్యాణమండపంలో ఆదివారం ది కావలి కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కిరాణా యువ వ్యాపారస్తులు ఎమ్మెల్యే దగుమాటికి ఘనస్వాగతం పలికారు. దుశ్శాలువతో ఘనంగా సత్కరించి పూలమొక్క అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రస్తుతం పెద్దపెద్ద మాల్స్, సూపర్ మార్కెట్లు వస్తున్న తరుణంలో ఎన్నో ఇబ్బందుల్ని ఎదుర్కొంటూ కిరాణా షాపు వ్యాపారస్తులు వ్యాపారాలు సాగిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు నాణ్యమైన సరుకుల్ని అందిస్తూ కస్టమర్ల అభిమానాన్ని, ఆప్యాయతల్ని చూరగొనాలన్నారు. వ్యాపారాలను బాగా చేసుకుని ఆర్థికంగా స్థిరపడాలన్నారు. వ్యాపారస్తుల్ని ఇబ్బందులు పెట్టకుండా, తనిఖీల పేరుతో వేధించకుండా తగిన ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలుగుదేశ ప్రభుత్వం పాలనలో అన్యాయాలు, అక్రమాలు జంగవన్నారు. స్వేచ్ఛగా, యథేచ్ఛగా వ్యాపారాలు నిర్వహించుకోవచ్చునని భరోసా ఇచ్చారు. కావలి ఆర్యవైశ్యులకు, వ్యాపారస్తులకు అండగా వుంటూ కాపలా కాస్తానని మరిమరి చెబుతున్నానన్నారు. ఈ ఎన్నికలలో మీరు చూపిన ఆప్యాయత అనురాగం, మద్దతు మరువలేనిదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మన పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. రానున్న ఐదేళ్లలో కావలి ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. కావలి రూపురేఖలు మారబోతున్నాయన్నారు. రామాయపట్నం పోర్టు, ఎయిర్‌పోర్టు, ఫిషింగ్ హార్బర్, పారిశ్రామిక సంస్థల రాకతో కావలి కనకపట్నం కాబోతుందన్నారు. కావలి ఒక గొప్ప నగరం కావడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములవుదామని పిలుపునిచ్చారు. మన తల్లిదండ్రులను ప్రేమించినట్లే కావలిని కూడా ప్రేమించాలన్నారు. అభివృద్దే ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తానన్నారు. ఎంతోమందికి ఉపాధి కలుగుతుందన్నరు. తద్వారా వ్యాపారాలు బాగా సాగుతాయన్నారు. కావలి కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ బాధ్యులుగా గతంలో తలపండిన పెద్దలు వుండేవారన్నారు. నేటి కాలానుగుణంగా యువతను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ అసోసియేషన్‌కు అందరు యువ వ్యాపారస్తులు ఎంపిక కావడం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఈ నూతన కమిటీ సభ్యుల్ని పేరుపేరున పలకరిస్తూ వారిని దుశ్శాలువలతో ఎమ్మెల్యే దగుమాటి సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, ఎయంసి మాజీ డైరెక్టర్ తిరివీధి ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, మాజీ మండలాధ్యక్షుడు నాయుడు రాంప్రసాద్, అభయం ఛారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు యిలింద్ర వెంకటేశ్వర్లు(ఇవిఎస్), నూనె మోహన్, గాదంశెట్టి వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గం :** ది కావలి కిరణా మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బలసా ప్రసాద్, కార్యదర్శి అయితా అభిషేక్, జాయింట్ కార్యదర్శులు నేరెళ్ళ సాయిమనోజ్, గాదంశెట్టి వంశీకృష్ణ, ట్రజరర్ సాయి సందీప్, జాయింట్ ట్రజరర్లుగాదంశెట్టి శ్రీకాంత్, కంకణాల భార్గవ్, కమిటీ సభ్యులు మునగనూరు తిరుపాలు, ఏల్చూరు శ్రీనివాసులు,కశెట్టి మనోజ్, నేరెళ్ల కృష్ణ, కనమర్లపూడి శరత్, దింటకుర్తి సుధాకర్, వాకా శ్రీనివాసులు, అప్పల్ అరుణ్, మద్దుల రామకృష్ణ, యిలింద్ర దీపక్‌కుమార్‌లు ప్రమాణ స్వీకారం చేశారు.



## పిఎం లైవ్ టెలికాస్టు తిలకించిన అధికారులు



**చేజర్ల ఆగష్టు 25 ప్రభాతవార్త :** భార ప్రధానమంత్రి నరేంద్రమోడీ జల్‌గావ్ మాహారాష్ట్రలో లఖ్‌పతి దిది స్వయం సంఘాల సమైక్యలపై ఆదివారం లైవ్ టెలికాస్టు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి లైవ్ టెలికాస్టులో మండలంలోని అధికారులు, ఎన్‌డిఎ కూటమి నేతలు హాజరై తిలకించారు. ఈలైవ్ టెలికాస్టులో ప్రధానమంత్రి ప్రజలనుద్దేశించి మాట్లాడుతు స్వయం సంఘాల గ్రూపులు మహిళలు ఆర్దికంగా బలపడేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ప్రతి మహిళను లక్షాధికారి చేయడమే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. స్వయం సంఘాల గ్రూపులలో బాగా విధులు నిర్వహించిన ఇఒఎలును ప్రశంసాపత్రాలను అందజేశారు.అలాగే మండలంలోని బ్యాంకు లింకేజి రుణాలు 4 కోట్లు 2 లక్షల రూపాయాలను గ్రూప్ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ విజయలలితా,ఎపిఒ సుజితా, ఎన్‌డిఎ కూటమి నాయకులు, రావిపెంచలరెడ్డి, రావి లక్ష్మీనరసారెడ్డి,కుంకు బాలయ్యనాయుడు, పొదుపు సంఘాల మహిళలు ,అధికారులు పాల్గోన్నారు.

## వాసవీ క్లబ్ ఆద్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు



**కలువాయి ఆగష్టు 25 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కలువాయిలో వాసవీక్లబ్ కలువాయి మండల శాఖ ఆద్వర్యంలో రీజయన్ చైర్మన్ పరిశీలన సందర్భంగా ఆదివారం విస్తృత సేవా కార్యక్రమాలను పలు ప్రదేశాలలో నిర్వహించారు. ముందుగా గ్రామ దేవత కలువాయమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి గోసేవ అనంతరం వృద్దుల ఆశ్రమం నందు వృద్దులకు రొట్టెలు పండ్లు వితరణ అదే విధంగా బజారు వీధిలోని మార్కెట్ సెంటర్ వద్ద మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో రిజియన్ చైర్మన్ సాయిరాం, జోన్ చైర్మన్ ప్రభాకర్, బుచ్చిరెడ్డిపాళెం వాసవీక్లబ్ అద్యక్షులు శ్రీనివాసులు, కలువాయి వాసవీక్లబ్ అద్యక్షులు మహేష్‌కుమార్, కోశాధికారి హరీష్, సభ్యులు పాల్గోన్నారు.

## శ్వాస మీద ద్యాస వుంచడమే ధ్యానం



**కలువాయి ఆగష్టు 25 ప్రభాతవార్త :** శ్వాసమీద ధ్యాస ఉంచి ధ్యానం చేయడం వల్ల ఎన్నో ఉపయోగాలు జరుగుతాయని ఫిరమిడ్ మెడిటేషన్ మాష్టర్ జి.వెంకట్రామన్ తెలిపారు. కలువాయిలోని బివిఎన్‌ఆర్ జడ్‌పి హైస్కూల్ నందు ఆదివారం ఫిరమిడ్ యోగా కార్యక్రమాన్ని యోగా సభ్యులతో గ్రామస్తులతో నిర్వహించారు.ఈకార్యక్రమంలో భాగంగా యోగా మాష్టర్ వెంకట్రామన్ మాట్లాడుతు ధ్యానం వల్ల సంపూర్ణ ఆరోగ్యం ఆత్మజ్ఞానం జ్ఞాపకశక్తి వృద్ధి,మానసిక ప్రశాంతత సంకల్ప శక్తివృద్ధి,జీవితం ఒక మహా పండుగగా వృద్ధి చెందుతాయని తెలియజేశారు. ఆత్మధ్యానం, మహా వాస్యధ్యానం,పిరమిడ్ ధ్యానం వంటి ధ్యాన వివరాలను సభ్యులకు తెలియజేశారు.5 వేళ్ళతో చేసే ద్యానంలో పంచభూతం పంచగుణాలు వాటి ద్వారా ధ్యానం చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గడం తదితర అంశాల గురించి వారికి తెలియజేశారు.అనంతరం ఈకార్యక్రమంలో పాల్గోన్న సభ్యులకు పిరమిడ్‌యోగా మాష్టర్ వెంకట్రామన్ ఆర్గనైజర్ విఆర్ శివకుమార్‌లు పిరమిడ్‌లు ,షిల్డ్‌లు, చిరుదాన్యాల అల్పాహారంను అందజేశారు.

## గంగమ్మ తల్లి ఆలయంలో సామూహిక కుంకుమార్చన



**సంగం ఆగష్టు 25 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలోని గంగమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా వైభవంగా కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారిని విశేషంగా పరమళపుష్పాలతో అలంకరించి పూజించారు. అనంతరం మహిళలు అమ్మవారికి సామూహికంగా కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు.

## మంత్రి నారాయణ ఆదేశాలు కావలిలో భేఖాతర్



**కావలి, ఆగష్టు 25 ప్రభాతవార్త :** మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాలు కావలిలో బేఖాతర్ అయ్యాయి. కావలి మున్సిపల్ అధికారులు మంత్రి ఆదేశాలు పాటించకుండా నిద్రావస్థలో వున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ట్రంకురోడ్డులో ఆవుల మందలు, వీధులలో కుక్కల్ని తొలగించాలని మంత్రి ఇటీవల అధికారుల్ని సీరియస్‌గా ఆదేశించారు. అయితే కావలి ట్రంకురోడ్డు, పోలీస్ స్టేషన్ల ముందు రాత్రి వేళలలో ఆవుల మందలు తిష్టవేస్తున్నాయి. వాహనాల రాకపోకలకు ఈ మందలు ప్రమాదాలుగా మారుతున్నాయని వాటిని వెంటనే తొలగించాలని మంత్రి నారాయణ ఆదేశించడం జరిగింది. అంతేకాకుండా కావలి పట్టణ పురవీధులలో ఏ వీధి చూసినా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కుక్కల ధాటికి పిల్లలు, ప్రజలు తట్టుకోలేక భయకంపితులవుతున్నారు. ఏ నిమిషంలో ఏ కుక్క గాటుకు గురికావాల్సి వస్తుందోనన్న భయంలో ప్రజలు వున్నారు. మంత్రి నారాయణ ఆవుల మందలు, కుక్కలు తొలగించి ప్రజల్ని ఆదుకోవాలని, ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించినా ఇక్కడి అధికారుల్లో చలనం లేకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా మంత్రి ఆదేశాలు పాటించాలని నిద్రావస్థను మున్సిపల్ అధికారులు వీడాలని ప్రజలు కోరుతున్నారు.

## మహిళలను లక్షాధికారులను చేయడమే లక్‌పతి దీదీ ప్రధాన లక్ష్యం



**గుడ్లూరు, ఆగష్టు 25, ప్రభాతవార్త :** స్వయం సహాయక సంఘాల్లోని మహిళలను లక్షాధికారులుగా తయారు చేయడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లక్ పతి దీదీ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు వర్చువల్‌గా పాల్గొన్నారు. మహిళలను గుర్తించి, వారికి అవసరమైన జీవనోపాదులను కల్పించి లక్షాధికారులను చేయాలనే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించారు. ఇప్పటికే కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ ద్వారా మహిళల ఎంపికను పూర్తి చేసినట్లు చెప్పారు. భారత ప్రధాని నరేంద్రమోదీ సంకల్పం మేరకు స్వయం సహాయక సంఘాల మహిళలకు వివిధ వ్యాపారాలకు అవసరమైన శిక్షణ, మార్కెటింగ్ సౌకర్యాలు, రుణ సదుపాయం కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఏడాది లక్ష రూపాయలకు పైగా ఆదాయాన్ని అర్జించి ఉపాధి అవకాశాలను విస్తరించడమే లక్ పతి దీదీ కార్యక్రమ ప్రధాన లక్ష్యంగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో పాటు వెలుగు అధికారులు, సీసీలు, మండల టీడీపీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, టీడీపీ నాయకులు ఉవ్వాడి వేణు, రాఘవులు, మాలకొండారెడ్డి, మేకల మాలి వెంకట నరసింహ, రమేష్, మల్లిఖార్జున, కారసాల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**కందుకూరు, ఆగష్టు 25, ప్రభాతవార్త :** పట్టణంలో కోవూరు రోడ్డులోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల బాలికలు గోపిక, కృష్ణుడి వేషాలు ధరించి ఉట్టికొట్టి అందరిని అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రకాశం జిల్లా నారాయణ పాఠశాలల ఏజీఎం పెద్దిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేయటం వల్ల విద్యార్థులకి, మన సంస్కృతి సంప్రదాయాలు చిన్న నాటి నుండి తెలుస్తుందని వివరించారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌కేఎం సుభాని మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలతో పాటు మంచి విద్యను అభ్యసించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజయలక్ష్మి, డీన్ రాము, ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ ఆశా క్రాంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీఅంకమ్మ తల్లి ఆలయ అనివేటి మండప నిర్మాణానికి రూ.69120 లు విరాళం



**కందుకూరు, ఆగష్టు 25, ప్రభాతవార్త :** పట్టణ గ్రామ దేవత శ్రీ అంకమ్మ తల్లి ఆలయ అనివేటి మండప నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అనివేటి మండప నిర్మాణానికి ఆదివారం ఒంగోలుకు చెందిన ముక్తినూతలపాడు వెంకటేశ్వరరావు ధర్మపత్ని లావణ్య లక్ష్మి కుమారులు అరుణ్ వశిష్ట, అనుదీప్ రూ.69,120లు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యుడు ఆవుల మాధవరావుకి అందజేశారు. దాత ముక్తినూతలపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారు ఎంతో మహిమగల అమ్మవారు అని, అమ్మవారికి మొక్కుకున్నాక తమ కుమారుడికి అమ్మవారి దయతో మంచి ఉద్యోగం వచ్చిందని, మొదటి నెల జీతాన్ని అమ్మవారి అనివేటి మండప నిర్మాణానికి కానుకగా సమర్పిస్తున్నామని తెలిపారు. కమిటీ సభ్యులు ఆవుల మాధవరావు మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, ఉపాధ్యాయులు పి.మురళి పాల్గొన్నారు.

## సంగం వెలుగు కార్యాలయంలో లఖ్‌పతిదిది



**సంగం ఆగష్టు 25 ప్రభాతవార్త :** సంగం వెలుగు కార్యాలయంలో ఎపిఎం విజయలక్ష్మీ లఖ్ పతి దిది కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందు పొదుపు మహిళలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఉపన్యాసాన్ని లైవ్ ద్వారా వినిపించారు. ఈ సందర్భంగా లఖ్‌పతి దిది కార్యక్రమానికి ఎంపికైన పొదుపు మహిళలకు సర్టిఫికేట్ అందజేసి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్నికి సర్పంచ్ రమణమ్మ,ఎంపిపి పద్మావతమ్మ,బిజెపి,టిడిపి, జనసేననాయకులు పాల్గోని పొదుపు మహిళలకు సర్టిఫికేట్స్ అందజేశారు. 217 సంఘాలకు 12 కోట్లు 62 లక్షల 50 వేల రూపాయాలు బ్యాంకు లింకేజి రుణాల చెక్కును పొదుపు మహిళలకు అందజేశారు. స్వయం స్వయం సహాయక బృందాల ద్వారా గ్రామణప్రాంతా మహిళలకు లక్షాధికారులు చేయడమే ప్రధానమంత్రి లక్ష్యమని అన్నారు. పొదుపు మహిళలకు జీవనోపాధి కల్పించి వారిని ఆర్దికంగా ఆదుకోని లక్షధికారులను చేసేందుకు ఈ పథకం ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకురాలు కాకు విజయలక్ష్మీ,టిడిపి నాయకులు బాణా శ్రీనివాసులురెడ్డి, షేక్,బాబు,జనసేననాయకులు ఆనందరావు, బాస్కర్,పొదుపు సభ్యులు పాల్గోన్నారు.

## పొదుపు మహిళలను లక్షాధికారులుగా తయారు చేయడమే ప్రభుత్వ ధ్యేయం




**లింగసముద్రం (కందుకూరు), ఆగష్టు 25, ప్రభాతవార్త :** స్వయం సహాయక సంఘాల మహిళలను లక్షాధికారులను చేయడమే భారత ప్రధాని నరేంద్ర మోదీ పొదుపు మహిళలను స్వయం ఉపాధి ద్వారా లక్షాధికారిగా తయారు చేయటమే ప్రభుత్వ లక్ష్యమని ఏపీఎం సింహాద్రిరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన లింగసముద్రం మండల పరిషత్ కార్యాలయంలో లక్‌పతి దీదీ అవగాహన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ మహిళలనుద్దేశించి వర్చువల్ ద్వారా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పం మేరకు స్వయం సహాయక సంఘాల మహిళలకు వివిధ వ్యాపారాలకు అవసరమైన శిక్షణ, మార్కెటింగ్ సౌకర్యాలు, రుణ సదుపాయం కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఏడాది లక్ష రూపాయలకు పైగా ఆదాయాన్ని అర్జించి ఉపాధి అవకాశాలను విస్తరించడమే లక్‌పతి దీదీ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా వివరించారు. అనంతరం నూతనంగా ఆర్‌పీలుగా నియమించిన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు నారాయణమ్మ, మాధవ, మాధవరావు, నాయకులు మాజీ ఎంపీపీ పూరిమెట్ల బాలకోటయ్య, కిలారి కొండయ్య, ఆ మద్దెల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు : హరిబాబు



**వలేటివారిపాలెం ఆగస్టు 25, ప్రభాతవార్త :** శ్రీకృష్ణాష్టమి పండుగను సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జి.కె.కన్‌స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరక్టర్ డబ్బుగొట్టు హరిబాబు ఆదివారం ప్రజలకు సూచించారు.ఈ మేరకు శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ పండుగపై హిందువులకు గల మక్కువ మరియు ఆవశ్యకతను ఆయన వివరించారు

## రాపూరు లైన్ ఇనస్పెక్టర్ పెంచలయ్య మృతి



**రాపూరు, ఆగష్టు25ప్రభాతవార్త :** రాపూరు సబ్‌స్టేషన్ పరిధిలోని రాపూరులో లైన్ ఇనస్పెక్టర్‌గా పనిచేస్తున్న గోమసాని పెంచలయ్య(58),శనివారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. తెగచర్లలోని ఆయన నివాసంలో మృతి చెందాడు. గతంలో కండలేరుసబ్‌స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న పెంచలయ్య నెల రోజుల క్రింతమే రాపూరుకు లైన్ ఇనస్పెకర్‌గా బదిలీపై వచ్చారు.ఆయన మృతిపట్ల రాపూరు సబ్ స్టేషన్ సబ్ ఇంజనీర్ కార్తిక్,సహచర సిబ్బంది సంతాపం తెలిపారు.

## నేడు మద్దెలమడుగు శ్రీకృష్ణ మందిరంలో కృష్ణాష్టమి వేడుకలు



**రాపూరు, ఆగష్టు25ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలోని మద్దెలమడుగు సెంటర్‌లో వున్న శ్రీ రాధాకృష్ణ సమేత గోపలకృష్ణమందిరంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించనున్నాట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ శ్రీకిరెడ్డి శశిధర్‌రెడ్డి తెలిపారు. ఇందులో బాగంగా ఉదయం 5.30కి స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకం,పూలాంగి సేవ నిర్వహించనున్నట్లు,అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటలకు స్వామి వారి కళ్యాణమహోత్సవం నిర్వహిస్తామన్నారు. తదుపరి అన్నదాన కార్యక్రమం వుంటుందని, భక్తులు ఈ కార్యక్రమాలలోపాల్గోని స్వామి వారిని దర్శించుకోని తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

## మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ పతి దీదీ లక్ష్యం



**రాపూరు, ఆగష్టు25ప్రభాతవార్త :** పోదుపు సంఘాలలోని మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ పతి దీదీ లక్ష్యమని రాపూరు మండలవెలుగు ఇన్‌ఛార్జ్ ఏపియం మాధవి తెలిపారు. ఆదివారం రాపూరు మండల ప్రజా పరిషత్ సమావేశ మందరింలోలక్ పతి దీదీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవీ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలోనిమహిళలను లక్ష్యధికారులను చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ పథకాన్ని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోఢీప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ పథకాన్ని స్వయం సహాయక సంఘాలలోని మహిళలందరూ వినియోగించుకోనివారి జివనోపాధిని పెంపోందించుకోండంతో పాటు ఆర్దికంగా బలపడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలోపలువురు సీసీలు, విఓఏలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గోన్నారు.

## వైసిపి నేతని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



బిట్రగుంట, ఆగస్టు 25 ప్రభాతవార్త బోగోలు మండలం ఎస్వీపాళెం గ్రామ వైఎస్ఆర్సిపి నేత ఆదాల వెంకటేష్ అనారోగ్య కారణంగా నెల్లూరు అపోలో వైద్యశాలలో చికిత్స పొందుతుండటంతో ఆదివారం కావలి మాజీ శాసనసభ్యులు, వైసిపి కావలి నియోజకవర్గ ఇన్చార్జ్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్ తదితరులు వున్నారు.

## భక్తుల్ని ఇబ్బందిపెడుతున్న మందుబాబుల వికృత చేష్టలు

**బిట్రగుంట, ఆగస్టు 25 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం అతిధి గృహాల వద్ద ఇటీవల కాలంలో మందుబాబులు హల్‌చల్ చేస్తూ భక్తులకు అసౌకర్యానికి కలిగిస్తున్నారని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఆరోపిస్తున్నారు. దేవస్థానం చుట్టుపక్కల మద్యం బెల్ట్‌షాపులు వుండటంతో వారి ఆగడాల వల్ల వీరు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ విషయమై ఇటీవల ఆలయ కార్యనిర్వహణాధికారి బిట్రగుంట పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. ఇకనైనా పోలీస్,ఎక్సైజ్ శాఖల అధికారులు స్పందించి పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ వెంకటేశ్వరస్వామి కొలువైన ప్రాంతంలో బెల్ట్‌షాపులు అరికట్టించి హల్‌చల్ చేస్తున్న మందుబాబులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వంద మంది గిరిజనులకు అన్నదానం



**కావలి రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త** సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణానికి చెందిన స్వర్గీయ గణేశం హజరత్‌రెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు గణేశం అజయ్‌రెడ్డి, గంగిరెడ్డిలు స్థానిక బుడమగుంటలోని వంద మంది గిరిజనులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా దాత గణేశం అజయ్‌రెడ్డి మాట్లాడుతూ మా తండ్రి హజరత్‌రెడ్డి జ్ఞాపకార్ధం పేదలకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా వుందని తెలిపారు. మా తండ్రి మా మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా గత నాలుగు సంవత్సరాలుగా పేదలకు సేవలందిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో కూడా అవకాశం వున్నప్పుడల్లా పేదలకు సేవలు అందిస్తామని తెలిపారు. గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ దాత గణేశం అజయ్‌రెడ్డి గత నాలుగు సంవత్సరాలుగా తమ సంస్థ ద్వారా పేదలకు సేవలందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. వారి తండ్రి పేరు మీద పేదల ఆకలితీర్చడం చాలా సంతోషంగా వుందన్నారు. హజరత్‌రెడ్డి ఆత్మకు శాంతిచేకూరాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గణేశం అర్చనరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



**వెంకటాచలం ఆగస్టు 25 ప్రభాతవార్త** మహిళ సాదికారతే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తుందని మండల టిడిపి అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ పేర్కొన్నారు.వెంకటాచలంలోని వెలుగు కార్యలయంలో ఆదివారం మహిళలకు ఆర్థిక వృద్ధికి లఖపతి దీదీ యోజన పథకం కార్యక్రమాని ప్రారంభించారు.రాజా యాదవ్ మాట్లడుతూ లఖపతి దీదీ యోజన పథకం అనేది మహిళా సాదికారతలో కొత్త శకానికి గుర్తుగా భారత ప్రభుత్వ ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.మహిళలను అన్ని రంగాలో సమానంగా అవకాశాలు కల్పించేందు ఎన్డీఏ కూటమి ప్రభుత్వ కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ద్వాకా మహిళలకు జీవనోపాది కల్పించే దిశగా ప్రభుత్వ వ్యక్తిగత రుణాలు ప్రోత్సహించే దిశగా అడుగులు వేస్తుందన్నారు.చంద్రబాబు నాయదు హయంలో మహిళకు పెద్దపీఠ వేయడం జరుగు తుందన్నారు.వైసిపి ప్రభుత్వ హంలో మహిళ రంగానికి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు.ప్రతి మహిళ ద్వాకా సంఘాలు ద్వారా అందించే సంక్షేమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మహిళలకు సర్టిఫికెట్స్‌లను అందజేశారు.ఈకార్యక్రములో వెలుగు ఏపిఎం సుమతి, సీసీలు ఓబమ్మ రాజేశ్వరమ్మ విజయమ్మ,మాదవి, తదితరులు పాల్గోన్నారు.

## మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు



**అనంతసాగరం,ఆగస్ట్25ప్రభాతవార్త:** మహిళలకు వడ్డీ లేకుండా 5లక్షల రూపాయల రుణలను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని ఎపిఎం వెంకట రమణారావ్ తెలిపారు. మండల కేంద్రమైన అనంతసాగరం వెలుగు కార్యాలయంలో ఆదివారం "లక్ పతి దిది " కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎపిఎం మాటలడుతూ ఈ పథకం కేంద్ర గ్రామాభివృద్ధి శాఖ అమలు చేస్తోందని, మొట్టమొదటగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడు దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో నివసించే రెండు కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరాలనే లక్ష్యంగా పెట్టుకున్నా న్నారు. 2023-24లో మధ్యాంతర బడ్జెట్‌లో దాదాపు 3కోట్లమంది మహిళలకు రుణాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. స్వయం సహాయక సంఘాలత్లో సభ్యులుగా ఉండి 18నుండి 50సంవత్సరాల వయసు మధ్యలో ఉన్నవారు లక్పతి దిది పథకానికి అర్హులన్నారు. అనంతరం బ్యాంక్ లింకేజీ, స్త్రీ నిధి, ఉన్నతి విఆర్ఎఫ్‌కుసంబంధించి 359మంది సభ్యులకు గాను 13.70కోట్ల రూపాయల నిధులు పంపిణీ చెక్‌ను టిడిపి మండల అధ్యక్షురాలు మునగపాటి సునీత, ఎంపిటిసి రాపూరు సుజాతమ్మ, టిడిపి నాయకులు చల్లా శివారెడ్డి, కేతా శ్రీనివాసులురెడ్డి లు మహిళలకు అందజేశారు. స్త్రీనిధి ఎజిఎం కామాక్షయ్య, స్త్రీనిధి మేనేజర్ జగన్, సిసిలు, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ప్రతిపాదనలు

అనంతసాగరం,ఆగస్ట్25ప్రభాతవార్త: మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కొరకు ప్రతిపాదనలు స్వీకరించనున్నట్లు మండల విద్యా శాఖాధికారి ఎం.వి-1 జానకిరామ్ , ఎంఇఒ 2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు ఆదివారం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డును జిల్లా ఉన్నతాధికారులు అందజేస్తారని, ఈనెల 31వ తేదీలోపు వారి ప్రతిపాదనలను విద్యావనరుల కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

## మర్రిపాడులో లక్‌పతి దీది కార్యక్రమం



**మర్రిపాడు, ఆగస్ట్25ప్రభాతవార్త:** మర్రిపాడు మండల కేంద్రంలో స్థానిక కార్యాలయంలో పొదుపు మహిళల సమక్షంలో కేంద్రం ప్రవేశపెట్టిన లక్‌పతిదీది కార్యక్రమాన్ని ఎపిఎం బుజ్జమ్మ సిబ్బందితో కలసి నిర్వ హించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్ నా యుడు, మాజీ మండల టిడిపి అధ్యక్షుడు శాఖమూరి నారాయణ పాల్గొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభ్యున్నతికోసం ప్రవేశపెట్టిన లక్‌పతిదీది పథకం మహిళల జీవనోపాదికోసం తోడ్పతుందన్నారు. ఈ సందర్భంగా ఎపిఎం బుజ్జమ్మ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభ్యున్నతి కోసం పొదుపు సంఘాల ద్వారా జీవనోపాది కల్పిస్తూ సమాజంలో ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతుందన్నారు. జిల్లాలో మర్రిపాడు మండలంలోని పొదుపు సంఘాలు సమైక్యతతో పారదృకత చూపుతూ బ్యాంక్ ద్వారా రుణాలు పొంది మహిళలు జీవనోపాది పొందడంలో జిల్లాలో ప్రధమస్థానంలో ముందుకు సాగుతున్నారు. మహిళా సంఘం ఏర్పాటులో ఎంతో కృషి చేసిన పొదుపు విఒఎలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను పొదుపు మహిళలకు శ్రీనిధి లోన్ల కింద మండలంలో 170 గ్రూపులకు 5.50కోట్ల రూపాయల నిధులను బ్యాంకు ద్వారా మంజూరు చేశారన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు నారాయణ, ఎల్ఐసి శ్రీనివాసులు, జి.శ్రీనివాసులు, షేక్ ఇమాంఖాసిం, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధి బాధితురాలికి నిత్యావసర సరుకులు పంపిణీ



**మర్రిపాడు, ఆగస్ట్25ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం పెగళ్ళపాడు ఎస్సీ కాలనీలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పెరుమాళ్ళ చిన్న పెంచలమ్మ పెంచ లమ్మకు ఆదివారం నియోజకవర్గ జ నసే న పార్టీ నాయకులు మాధవ్, ఉప ఇన్‌చార్జ్ నాగరాజుయాదవ్, మర్రిపాడు మండల ప్రధాన కార్యదర్శి డబ్బుగొట్టు సునీల్ యాదవ్‌లు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు.

## పెరుగుతున్న ఉల్లి ధరలు



**ఉలవపాడు, ఆగష్టు 25, ప్రభాతవార్త** పెద్ద ఉల్లి ధరలు మళ్లీ క్రమక్రమంగా పెరుగుతూ ఉన్నాయి. ప్రస్తుతం కేజీ రూ.50 ఉన్న ఉల్లి వ్యాపార దుకాణాల్లో పలుకుతుంది. గత ఏడాది ఒకానొక సమయంలో ధరలు పెరుగుతూ రూ.90 నుంచి రూ.100లు పలికాయి. అనంతరం ఈ ఏడాది మార్చి, ఏఫ్రిల్ నెలలో కొత్త పంట వచ్చిన తర్వాత క్రమంగా ధరలు తగ్గుతూ కొత్త ఉల్లి రూ.100కు నాలుగు కేజీలు కూడా ఆటోలో సైతం గ్రామాల్లో ఇళ్ల వెంబడి తిరిగి అమ్మారు. దుకాణాల్లో సైతం ఇలాగే అమ్మారు. రైతులకు పచ్చి పంట వచ్చిన సమయంలో ధరలు దిగ కోసి మరి అమ్మారు. మళ్లీ మే నెల ప్రారంభం నుంచి క్రమంగా ఉల్లి ధరలు పెరుగుతూ రూ.100కు మూడు కేజీలు ఇస్తూ వచ్చారు. ప్రస్తుతం రూ.100కు రెండు కేజీలు మాత్రమే ఇస్తున్నారు. ఈ ధరలతో రైతులు నష్టపోగా నిలువ ఉంచిన వ్యాపారులు మాత్రం ప్రస్తుతం లబ్ది పొందనున్నారు.

## విద్యార్థులు నీతి కథలు చదవాలి



**ఉలవపాడు, ఆగష్టు 25, ప్రభాతవార్త** విద్యార్థులు నీతి కథలు చదవాలని ఉలవపాడు శాఖ గ్రంధాలయ అధికారి దాసరి కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక శాఖా గ్రంధాలయంలో విద్యార్థులకు బుక్ రీడింగ్ స్టోరి టెల్లింగ్ నిర్వహించి విద్యార్థులతో నీతి కథలు చదివించారు. ఆయన మాట్లాడుతూ నీతి కథలు చదవడం ద్వారా విద్యార్థులో మంచి నడవడిక వస్తుందన్నారు. విద్యార్థులు నిరంతరం పుస్తక పఠనం చేయాలన్నారు. దీని వల్ల అనేక విషయాలపై విద్యార్థులకు అవగాహన వస్తుందన్నారు. అదే విధంగా ఉలవపాడు మండలం చాకిచర్ల గ్రామంలో ఉలవపాడు శాఖ గ్రంధాలయానికి అనుబంధ సంస్థ ఆయన బుక్ డిపాజిట్ సెంటర్ నందు చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని లైబ్రేరియన్ రాణిమ్మ నిర్వహించారు.

## మహిళలకు ఉపాధి కల్పించడమే లక్‌పతి దీదీ లక్ష్యం




**కోవూరు , ఆగష్టు 25 ప్రభాతవార్త :** స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం లక్‌పతి దీదీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలిపారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయం సమావేశ మందిరంలో ఈ పథకానికి సంబంధించి పొదుపు మహిళలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా కోటి మంది మహిళలు లక్షాధికారులు కావడం జరిగిందని, మరో మూడు కోట్ల మంది మహిళలను లక్షాధికారులను చేయడమే ఈ పథకం యొక్క ఉద్దేశమని అన్నారు. దేశంలో 83 లక్షల స్వయం సహాయక సంఘాలు ఉండగా.. అందులో 9 కోట్లకు పైగా మహిళలు సభ్యులుగా ఉన్నారు. వార్షిక ఆదాయం తక్కువగా ఉన్న మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడమే ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశం. దీంతో పాటు మహిళలకు మార్కెట్‌లో డిమాండ్ ఉండే పథకాలపై సాంకేతిక శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. పొదుపు మహిళలు ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సుబ్బరాజు, వెలుగు సీసీలు రాము, సౌరీ, పద్మావతి, వసంత, సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, కోశాధికారి ధనమ్మ, తదితరులు ఉన్నారు.

## మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలి




**కోవూరు , ఆగష్టు 25 ప్రభాతవార్త** : పొదుపు మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లక్‌పతి దీదీ కార్యక్రమాన్ని మహిళల్లోకి తీసుకెళ్లి వారిలో అవగాహన కల్పించిన సీఆర్‌పీలను ప్రశంసాపత్రాలతో సత్కరించడం మంచి కార్యక్రమమని మండల పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం లక్‌పతి దీదీ పథకాన్ని పొదుపు మహిళల్లోకి తీసుకెళ్లి వారిలో అవగాహన కల్పించిన సీఆర్‌పీలకు, వీవోఏలకు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు మహిళల్లో ఉపాధి కల్పించడం వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, ఆదాయం పెంచడం లాంటి స్వయం సమృద్ధి సాధికారత పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆర్థికంగా వెనుకబడిన పొదుపు మహిళలను ముందుకు తీసుకురావడానికి లక్‌పతి దీదీ పథకం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సుబ్బరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్, సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, కార్యదర్శి ధనమ్మ, సీసీలు రాము, సౌరీ, పద్మావతి, వసంత, తదితరులు ఉన్నారు.

## 27న మండల సాధారణ సర్వసభ్య సమావేశం

**కావలి రూరల్, ఆగష్టు 25 ప్రభాతవార్త** కావలి మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 27వ తేది ఉదయం 11 గంటలకు కావలి ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో జరుగుతుందని కావలి ఎంపిడివో పి.శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యంగా పారిశుధ్యం, సీజనల్ వ్యాధుల నిర్మూలన, ఉపాధి హామీ పథకంపై సమీక్ష జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనాలని కోరారు.

## గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు

**ఇందుకూరుపేట, ఆగష్టు 25, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని పల్లెపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో ఆదివారం సర్వమత ప్రార్ధనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా కమిటీ సభ్యులు గంపల మంజుల మహాత్మాగాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము, నూలు మాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ స్థలదాత పొనక కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రము, నూలుమాల సమర్పించారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు కమిటీ సభ్యులు గంపల మంజుల మహాత్మాగాంధీ యొక్క ఆశయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, స్కూల్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు సంఘాలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం



సీతారామపురం ఆగష్టు 25 ప్రభాతవార్త మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై ప్రధానమంత్రి నరేంద్రమోడి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో సీతారామపురం సర్పంచ్ కొడవటి కంతి బాగ్యమ్మ,డిఆర్‌డిఎ వెలుగు ఎపిఎం డిడబ్ల్యూ సుధాకర్‌రావు ఇన్‌చార్జి ఎంపిడిఒ భార్గవీలు హాజరై పొదుపు సంఘాల సభ్యులు సిబ్బందితో సమావేశం అయ్యారు. అనంతరం పొదుపు గ్రూప్ సభ్యులకు చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతు ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రభుత్వాల ముఖ్య ఉద్దేశం పొదుపు సంఘాలలో ఉన్నటువంటి పేద మహిళలను లక్షాధికారులుగా చేయాలనే ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంకితభావంతో పొదుపు సంఘాల సభ్యులను ప్రోత్సహిస్తు చిన్నచిన్న వ్యాపారాలను చేసుకోవడానికి ఉమెన్‌లెడ్ ఎంటర్‌ప్రైజస్ సీడ్ క్యాపటల్ ద్వారా రుణాలను మంజూరు చేస్తు సబ్సిడి రూపంలో ప్రోత్సహిస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో ట్రైనింగ్ సిఆర్‌పిలు పొదుపు సంఘం మహిళలు,సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## భూ బాధితుల సదస్సుకు తరలివచ్చి జయప్రదం చేయాలి




**కావలి, ఆగస్టు 25 ప్రభాతవార్త** గత వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది పేదల భూములను లాక్కొని భయభ్రాంతులకు గురి చేశారని వారందరికి అండగా వుండాలన్న సంకల్పంతో భూ బాధితుల సదస్సును నిర్వహిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య తెలిపారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో ఆదివారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దామా మాట్లాడారు. విజయవాడ రైల్వే స్టేషన్ సమీపంలో దాసరి నాగభూషణరావు భవనంలో ఈ నెల 28వ తేదిన భూ బాధితుల సదస్సును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సదస్సుకు రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో వున్న భూ బాధితులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా అధికారాన్ని అడ్డంపెట్టుకుని వైసిపి నేతలు, రాజకీయ నాయకులు పేదల భూములను దౌర్జన్యంగా లాక్కొని ఆక్రమించుకున్నారని ఆయన దుయ్యబట్టారు. చిత్తూరు జిల్లాలో వైసిపి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన భూ బాగోతాలు ఎక్కడ బయటకు వస్తాయో అన్న భయంతో ఆర్డీవో కార్యాలయంలో ఫైల్స్‌ను కూడా తగలబెట్టారన్నారు. అంతేకాకుండా అగ్రిగోల్డ్ బాధితుల భూములు కూడా బయటకు వచ్చేసరికి వాటికి సంబంధించిన ఫైల్స్ కూడా తగులబెడుతున్నారన్నారు. వైసిపి పాలనలో భూములు కోల్పోయిన బాధితులు అందరూ భూ బాధితుల సదస్సుకు తరలిరావాలన్నారు. ఈ సదస్సులో బాధితుల వారి వివరాలు సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు వారి భూముల్ని తిరిగి ఇప్పించేందుకు సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. అలాగే కావలికి సంబంధించి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి బంధువులు మద్దూరుపాడు పాల కేంద్ర పక్కన ప్లాట్లను ఆక్రమించి ప్రహరీ గోడ కట్టారన్నారు. ఈ భూ బాధితులు కూడా సదస్సుకు వస్తామని చెప్పారన్నారు. అలాగే వెంగాయగారిపాళెం, ఇతర ప్రాంతాలలో కూడా రైతుల పొలాలను రాయించుకుని రియల్ ఎస్టేట్ వేశారన్నారు. ఆ పొలాలకు డబ్బులు చెల్లించకుండా రైతుల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వారు కూడా ఈ సదస్సులో పాల్గొన్నాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బలిజేపల్లి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దమ్ము దర్గాబాబు, సిపిఐ కావలి నియోజకవర్గ సహాయ కార్యదర్శి పి.బోసు, సిపిఐ నేతలు నరసింహారావు, చేవూరు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## బండేపల్లిలో ఘనంగా గంగమ్మ జాతర ప్రారంభం



**మనుబోలు, ఆగష్టు 25, ప్రభాతవార్త** మండలం లోని బండే పల్లి గ్రామంలో ఆదివారం రాత్రి గంగమ్మ జాతరను ప్రారంభించారు. ప్రతి మూడు సంవత్సరా లకు ఒక సారి ఈ గ్రామం లో గంగమ్మ జాతరను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. గంగమ్మ జాతరను పురస్కరించుకుని గ్రామంలో గంగమ్మ దేవా లయం చుట్టు ఎక్కల వీధుల్లో విద్యుత్ దీపాల అలంకరణలతో ఊరంతా శోభాయమానంగా దర్శనమిస్తుంది. గంగమ్మ జాతర ను చూసేందుకు బంధువులంతా బండేపల్లికి చేరుకున్నారు. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి గంగమ్మ తల్లికి పుట్టబంగారం, నైరుతిరుపు, నెల్లూరు రాయభారం, కాటమరాజుకథ, పూలఅలంకరణ, వీరతాళ్లు, తప్పెట్లు, మంగళవాయిధ్యాలు, బాణసంచా శబ్దాలు, గొల్లల వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆవుల నరేంద్రబాబు, ఉడతా రవి, మేకల యోగేశ్వరరావు, గ్రామ ప్రజలు విజయ వంతంగా నిర్వహించారు. అలాగే సోమవారం ఈ గ్రామంలో సోమవారంతో గంగమ్మ జాతర ముగుస్తుంది.

## సిమెంట్ స్మగ్లింగ్



**మనుబోలు, ఆగష్టు 25, ప్రభాతవార్త** మండల కేంద్రమైన మనుబోలులో నకిలీ సిమెంటు యథేచ్ఛగా అమ్మకాలు, కొనుగోలు జరుగుతున్నాయి. ఒక్క ఆదివారం పూట భారీ ఎత్తున సిమెంటు లారీల నుండి సిమెంట్‌ను అన్‌లోడ్ చేస్తున్నారు. ఈ వ్యవహారం గత కొన్నేళ్లుగా జరుగుతుంది. కోదండరామపురం పామాయిల్ ఫ్యాక్టరీ దగ్గర సిమెంట్ బ్రిక్స్ తయారు చేసే నిర్వాహకులు ఈ సిమెంట్‌దొంగ వ్యాపారం చేస్తున్నారు. వివిధ కంపెనీల నుండి సిమెంట్ లోడ్‌ను అమ్మేసి తిరిగి వెళ్తున్న ఖాళీ లారీల్లోమిగిలిన సిమెంట్‌ను ఇక్కడ సిమెంట్ బ్రిక్స్ వాళ్ళకు అమ్ముతున్నారు. ఈ మిగిలిని సిమెంట్‌ను ఒక బస్తారూ.50వేలు లెక్కన డ్రైవర్ల వద్ద కొని వీటిని బస్తాల్లో సిద్ధం చేసి రూ.250 నుంచి రూ.300లకు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తారు. ప్రతి రోజు ఈ విదంగా కొన్ని లారీలు లూజు సిమెంట్‌ను అన్‌లోడ్ చేస్తారు. ఈ లూజ్ సిమెంట్‌ను బస్తాల్లో నింపి ఇక్కడ వ్యాపారులు జగనన్న లేఅవుట్లకు ,ఇతర నిర్మాణాలకు అమ్మేస్తున్నారు. ఈ నకిలీ సిమెంట్ దందా యధేచ్ఛగా జరుగు తున్నా పట్టించుకునే వాడులేడు.ఈ వ్యాపారంలో ఈ నిర్వాహకులులక్షలు అర్జిం చారు. విజిలెన్స్, పోలీసులు కళ్లుకప్పి ఈ లూజు సిమెంట్‌ను కొనుగోలు, అమ్మకం చేయడం పెద్ద స్మగ్లిం గ్‌ను మరిపిస్తుంది. గత వైకాపా ప్రభుత్వంలో వీళ్లంతా లూజు సిమెంటు వ్యాపారంలో లక్షలు అర్జిం చారు. ఈ లూజుసిమెంట్‌లో బూడిద కలిపిఅమ్ముతున్నట్లు సమాచారం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రావడంతో ఈ నకిలీ సిమెంట్ వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉత్సవ విగ్రహాలుగా సచివాలయ భవనాలు




**వలేటివారిపాలెం ఆగష్టు 25, ప్రభాతవార్త** గ్రామసచివాలయాలలో నిర్మించిన భవనాలు ఉత్సవ విగ్రహాలుగా మారాయి.గత ప్రభుత్వ హయాంలో ప్రతి 2వేల జనాబాకు ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేశా రు. ప్రభుత్వ సేవలన్నీ క్షేత్రస్ధాయిలో ఇక్కడ నుంచే ప్రజలకు అందించాలని నిర్ణయించారు. ఇందుకోసం ప్రతి సచివాలయ గ్రామంలో సచివాలయం, విలేజి క్లినిక్,సంపద ఉత్పత్తికేంద్రం, రైతుభరోసా కే ంద్రాలకు చక్కటి భవనాలును నిర్మించారు. ఇందుకోసం ప్రతి గ్రామానికి రూ.1కోటి రూపాయలు చొప్పున రూ.15కోట్లకిపైగా వెచ్చించారు.నేడా భవనాలు పూర్తిస్ధాయిలో వినియోగించడం లేదు.పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంటు, వెల్ఫేర్ అసిస్టెంటు,వీఆర్వో,ఏఎన్ఎం,ఎంఎల్‌హెచ్‌పీ,వ్యవసాయ అసిస్టెంట్,ఉద్యానవన అసిస్టెంటు, సర్వేయర్, మహిళాపోలీసు ఇలా అన్నిశాఖల ప్రతినిధులు ఇక్కడే విధులు నిర్వహించాలన్నారు. ఈ మేరకు సిబ్బందిని రెగ్యులర్ ప్రాతిపదికనే నియమించారు.ఈ వ్యవస్ధ పనితీరు అధ్వానంగా ఉంది.రైతుభరోసా కేంద్రాలు,హెల్త్ క్లినిక్‌లు,మిల్క్‌సెంటర్స్ తెరిచే నాధుడే లేరు.సచివాలయాల్లో ఇద్దరు ముగ్గురు సిబ్బంది కూర్చొని కాలక్షేపం చేస్తుంటారు.అయ్యవారిపల్లె, పోలినేనిచెరువు, శాఖవరం, అంకభూ పాలపురం,కలవళ్ల,నూకవరం తదితర వీఆర్వోలు ఎపుడూ సచివాలయాలకు సకాలంలో వచ్చిన దాఖలాలు లేవు.ప్రజలంతా ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతుంటారు.ఫోన్‌లు చేయడంలో నిమగ్నం:సిబ్బందికి చాలినంత పనిలేకపోవడంతో దిక్కుతోచడం లేదు.తరచూ ఫోన్‌లో నిమగ్నమవుతుంటారు.మహిళాపోలీసుల వలన ప్రజలకు ఒరిగిందేమీ లేదు.శాంతిభద్రతలు విషయంలో సంబంధిత పోలీస్ స్టేషన్ సిబ్బందే చూస్తుంటారు.వీరు మాత్రం సచివాలయ సిబ్బందికి సహాయకులుగా మారారు.ఇక సచివాలయానికి ఒక సర్వేయర్ ఉన్నారు.గ్రామ సర్వేవివరాలుపై అవగాహన ఉండదు.పంచాయతీ కార్యదర్శులుకి ఒక్కొక్కరికి రెండు మూడు గ్రామాలు అదనపు బాధ్యతలు ఇచ్చారు.వీరెక్కడ ఉంటారో వీరికే తెలియదు.క్షేత్రస్ధాయిలో పరిస్ధితిని గమనించకుండా గత ప్రభుత్వం చేసిన తప్పిదంగా పలువురు వాఖ్యానిస్తున్నారు.అదే నాలుగైదు సచివాలయాలకు ఒకరిని కేటాయిస్తే చాలినంత పని ఉండే అవకాశం ఉంటుంది.ఆ దిశగా ఆలోచించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు కోరుతున్నారు. ఉదాహరణకు వెల్ఫేర్ అసిస్టెంటు సామాజిక పింఛను గురి ంచి సేవలు చేయాల్సి ఉంది.ఈ పని ఒకటి రెండు రోజుల్లో పూర్తివుతుంది.మిగిలిన రోజుల్లో సమయంలో ఖాళీగా ఉంటారు.దీంతో ఆయాశాఖల అధికారులు వీరిని ఇతరత్రా పనులు పురమాయిస్తారు.ఇందులో బాగంగా ఇంజనీరింగు అసిస్టెంట్లను డిప్యూటేషన్‌పై ఏఈ ఆఫీసుకు వెళ్తున్నారు.బడేవారిపాలెం హౌసింగు అసిస్టెంటుకు మండల ఇన్‌చార్జీ విధులు అప్పగించారు.అదేవిధంగా ప్రతి శాఖకు చెందిన ఉద్యోగి ఆయా శాఖాధికారి పర్యవేక్షణలో ఉంటారు.దీంతో ఆ ఉద్యోగి సచివాలయం,లేదా సంబందిత శాఖాధికారి కార్యాలయం లేదా క్షేత్రస్ధాయిలో ఉండాల్సి వస్తుంది.అయితే ఈయన ఎక్కడ ఉంటారో ఎక్కడ ఉండరో తెలియని పరిస్ధితి.రైతు భరోసా కేంద్రాలు, విలేజి క్లినిక్‌లు, సంపద ఉత్పత్తికేంద్రాలు ఉత్సవ విగ్రహాలుగా నిలిచిపోయాయి.అయ్యవారిపల్లెలో సచివాలయ భవన నిర్మాణం పూర్తయినాప్రారంభించలేదు. అది నిరుపయోగంగాఉంది. సచివాలయాన్ని మాత్రం అద్దెభవనంలో నిర్వహిస్తున్నారు.

**అల్లాడుతున్న సిబ్బంది:**సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి,సంబందిత శాఖాధికారి,ఎంపీడీల పర్యవేక్షణలో ఉన్నారు. సెలవు పెట్టాలన్నా ముగ్గురి అనుమతి పొందాల్సివస్తుందని పలువురు వాపోతున్నారు.సచివాలయాల్లో విధుల నిర్వహణకు అవసరమైన డివైసీలు,ప్రింటర్‌లు,స్టేషనరీని సరఫరా చేయడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. పింఛన్లు 1వ తేదీనే పంపిణీచేయాలని ప్రభుత్వం ఆదేశిస్తుంది.క్షేత్రస్ధాయిలో డివైసీల కొరత వెంటాడుతుంది.అందుబాటులో ఉన్న రెండు మూడు డివైసీలుతో పంపిణీలో జాప్యం జరుగుతుందని సిబ్బంది వాపోతున్నారు.ఉన్నతాధికారులుతోపాటు పాలకులు ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సంగంలో సద్భావన ర్యాలీ




**సంగం ఆగష్టు 25 ప్రభాతవార్త** సంగంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆద్వర్యంలో నిర్వాహకులు మహాకరుణ మోగా శాఖాహార ర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా తిరమనకొండ రాజరాజేశ్వరీ పీఠ పీఠాదిపతులు రాజరాజేశ్వరనందస్వామి పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని గ్రామా పెద్దలు కర్నాటి రవీంద్రరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జై శాఖాహారం అంటు జైజై శాఖాహారమంటు నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ రాజరాజేశ్వరనాంద స్వామి ఆశ్రమం వరకు కొనసాగింది. అనంతరం ఇతర జిల్లాల నుండి వచ్చిన పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మాష్టర్లను రాజరాజేశ్వరానందస్వామి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ధ్యానం చాలా గొప్పదని రాజరాజేశ్వరానందస్వామి తెలిపారు. ప్రతి ఒక్కరు ధ్యానం చేయాలని ఆయన సూచించారు. పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## సిఐని సన్మానించిన ఎంపిపి శ్రీనివాసులు



**బుచ్చి ఆగష్టు 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన సిఐ శ్రీనివాసులురెడ్డిని ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీనివాసులు సిఐతో కొద్దిసేపు మండలం గురించి మాట్లాడారు. బుచ్చి టౌన్‌లో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య వుందని ఆయన సిఐ దృష్టికి తీసుకొని వచ్చారు . ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రజినాకాంత్, తమ్మిరెడ్డి, సుధాకర్, బాబు, మూగా శ్రీదర్ , ధర్మ, వాసు, కడివేటి రవి తదితరులున్నారు.

## మొక్కలు జీవకోటికి ప్రాణవాయువును ఇస్తాయి

**కోవూరు , ఆగస్టు 25 ప్రభాతవార్త :** కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఈ నెల 30వ తేది మొక్కలు నాటే కార్యక్రమానికి సంబంధించి ఆదివారం నెల్లూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శివరామకృష్ణ.. కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్‌తో నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు జీవకోటికి ప్రాణవాయువును ఇస్తాయని, ఈ మొక్కల పెంపకం అనేది ప్రతి ఒక్కరూ ఒక ఉద్యమంలా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటమే కాకుండా వారి సంరక్షణ బాధ్యతలు కూడా చేపట్టి



నప్పుడే ఈ లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఈ తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఆక్సిజన్ ఎక్కువగా వచ్చే మొక్కలు నాటేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు కోవూరు ఎస్సై రంగనాథ్‌గౌడ్ పూర్తి సహకారం అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వారు ఏయే ప్రాంతాల్లో మొక్కలు నాటాలో పరిశీలన చేపట్టారు.

## సిరెనా టెక్నాలజీ రోబోల వినియోగంతో విద్యాబోధన సులభతరం

**నెల్లూరు, ఆగస్టు25 ప్రభాతవార్త- విద్య** విద్యా వ్యవస్తనా నాటికి అభివృద్ది చెందుతుం దని, దీనికి అనుగుణంగా సిరే నా టెక్నాలజీ రోబో లని విద్యా వ్యవస్థలో వినియోగిం చటం ద్వారా విద్యార్ధులకు సబ్జె క్టును సులభతరంగా అర్ధమ య్యేలా చేయవచ్చని అపుస్మా జిల్లా అధ్యక్షు డు నేలనూతల శ్రీధర్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్దానిక ఏసీ నగర్ శ్రీ వివేకానంద పాఠ శాలలో నిర్వహించిన సిరేనా టోక్నాలజీ రోబోల ప్రధర్శనలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మా ట్లాడారు. అన్నీ రంగాల్లో రోజు రోజుకు



ఆత్యాధునిక సాంకే తికత వృద్ధి చెందుతుంద న్నా రు. ఇందులో బాగంగా విద్యావ వ్యవస్దలో కూడా సాంకేతికను వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నా రు. నేడు సిరెనా టెక్నాలజీ రోబోలతో విద్యార్ధులకు సులభతరంగా సబ్జెక్ట్సును బోదించగలుగుతున్నామని పేర్కొన్నారు. సిరేనా టెన్నాలజీ సిఓఓ యుగంధర్‌రెడ్డి మాట్లాడుతు ఇప్పటికే మహానగరాల్లోని యూనివర్సిటీల్లో, కళాశాలల్లో, విద్యాసంస్దల్లో తమ సంస్ద సేవలను అందిస్తుందన్నారు. విద్యార్దులకు బోధన సులభతరం చేయటంతో పాటూ వారికి చిన్నతనం నుండే శాస్త్రసాంకేతికల్లో ఉత్సాహం కల్పించేందుకు ఈ రోబోలు ఉపకరి స్తాయన్నారు. తమ సంస్దఅందిస్తున్న ఈ అవకాశాన్ని అన్నీ విద్యాసంస్దలు వినియోగించుకోవాలన్నారు. ఒప్పదం కుదిరిన పాఠశాలల్లో రోబోటిక్స్ ల్యాబ్స్, ట్రైనర్స్, అన్నీ తమ సంస్దనే చూసుకుంటుందన్నారు. మరిన్ని వివరాలకు డబ్యూడబ్యూడబ్యూ.సిరేనాటెక్.కామ్ వెబ్‌సైట్‌లో తమను సంప్రదించవచ్చన్నారు. సంస్ద సిఈఓ హరిహరన్‌భోజా, ప్రతినిధులు సాయి సిద్దిక్, నెల్లూరు సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## గుండాల హనుమాన్‌రెడ్డి కి నివాళులర్పించిన మంత్రి ఆనం

**ఆత్మకూరు, ఆగస్ట్ 25ప్రభాతవార్త:** ఆత్మకూరు మాజీ సర్పంచ్ గుండాల హనుమాన్ రెడ్డి శనివారం మృతిచెందారు. ఆదివారం దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు కు విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి గుండాల హనుమాన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హనుమాన్‌రెడ్డి కుమారుడు గుండాల



అనిల్‌కృష్ణారెడ్డి(మెడికవలర్ హాస్పిటల్స్ ఎండి) కి సానుభూతి తెలిపి వారి కుటుంబానికి సానుభూతి తెలిపి ఓదార్చారు. ఈకార్యక్రమంలో సాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వర్‌రెడ్డి, ఊరిమిండి వెంకటేశ్వర్‌రెడ్డి, 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి, సూరా శ్రీధర్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తూర్పుపూండ్ల గ్రామంలో వివాదం

**సైదాపురం, ఆగష్టు 25, ప్రభాతవార్త** మండల పరిధిలోని తూర్పుపూండ్ల గ్రామంలో వివాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జడపల్లి శీనయ్య శనివారం రాత్రి తన ఇంట్లో నిద్రిస్తుండగా సమీప బంధువు అయిన శిముడు వెంకటేశ్వర్లు అర్ధరాత్రి శీనయ్య గొంతుపై కత్తితో దాడి చేసి గాయపరిచాడు. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గూడూరులోని ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న సైదాపురం ఎస్సై ఆదివారం తెల్లవారు జామున గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టి కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసులో ముద్దాయి అయిన శిముడు వెంకటేశ్వర్లు ఆదివారం పురు గుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో బంధువులు గూడూరులోని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్సల నిమిత్తం తరలించారు.



వార్త 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సంచలనమైన వార్తలతో పాఠకుల మన్ననలు పొందుతూ
దిగ్విజయముగా 27 వసంతాలు పూర్తిచేసుకొని
28వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
తెలుగు జాతీయ దిన పత్రిక వార్త
యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టు సోదరులకు
మా శుభాకాంక్షలు...
Dr.N.Satyanarayana &G.Krishna Mohan's
VISWASAI
JUNIOR COLLEGE'S
NELLORE, TIRUPATI

వార్త 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నైతిక విలువలతో కూడిన జర్నలిజంతో ప్రజా సమస్యలను విశ్లేషణాత్మక కథనాలతో
నిరంతరము అందిస్తూ, ప్రభుత్వాలకు, ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా నిలుస్తూ...
అలుపెరుగని పోరాటం సాగిస్తూ... 28వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
తెలుగు జాతీయ దిన పత్రిక వార్త యాజమాన్యానికి, సిబ్బందికి,
జర్నలిస్ట్ సోదరులకు మా శుభాకాంక్షలు...
SADHGURU
Nourishing New Era Minds... With Global outlook ...
Affiliated to CBSE - No. 130740
Silver Oaks
SCHOOL

వార్త 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సంక్షేమము, అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా
నైతిక విలువలతో కూడిన జర్నలిజంతో
ప్రజా సమస్యలను విశ్లేషణాత్మక కథనాలతో నిరంతరము అందిస్తూ,
ప్రభుత్వాలకు, ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా నిలుస్తూ...
అలుపెరుగని పోరాటం సాగిస్తూ... 28వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న తెలుగు జాతీయ దిన పత్రిక వార్త
యాజమాన్యానికి, సిబ్బందికి,
జర్నలిస్ట్ సోదరులకు మా శుభాకాంక్షలు...
పరిటాల వీరాస్వామి - వైసీపి మండల అధ్యక్షులు
అనుమోలు వెంకటేశ్వర్లు - వైసీపి సీనియర్ నేత పోలినేనిపాలెం.
గుత్తా గోపి - ఎస్.ఎం.సి మాజీ చైర్మన్, వైసీపి సీనియర్ నేత వలేటివారిపాలెం.
పెయ్యల మల్లికార్జున రావు - చుండి మోడల్ స్కూల్ మాజీ చైర్‌పర్సన్.
డబ్బుగొట్టు హరిబాబు - జాతీయ ప్రధాన కార్యదర్శి బి.సి సంక్షేమ సంఘం, కాకర్లపాలెం.
నాగిరెడ్డి శివరామిరెడ్డి - వైసీపి సీనియర్ నేత రోళ్లపాడు.
బాపతు మాలకొండారెడ్డి - వైసీపి సీనియర్ నేత రామచంద్రాపురం.
చప్పిడి రాధాకృష్ణ - వైసీపి సీనియర్ నేత

## లకపతిదీదీలకు సన్మాన కార్యక్రమం



**సైదాపురం, ఆగష్టు 25, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని వెలుగు కార్యాలయంలో ఏపీఎం రాధమ్మ ఆధ్వర్యంలో ఎస్‌హెచ్ జీలకు సంబంధించిన లకపతి దీదీలకు ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించి సర్టి ఫికేట్లు అందించారు. ఏపీఎం రాధమ్మ మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఎస్‌హెచ్‌జీలకు సంబంధించిన లకపతి దీదీలకు, సీఆర్పీలను సత్కరించు కార్యక్రమం ఆదివారం వెలుగు కార్యాలయంలో డీఆర్‌డీఏ పీఓఏలతో వీక్షించడం జరిగిందని తెలిపారు. అనంతరం సత్కార కార్యక్రమం నిర్వహించి సర్టిఫికేట్లు అందించారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అభివృద్ధికి విరాళం



**వింజమూరు, ఆగస్ట్25ప్రభాతవార్త:** వింజమూరు మండలం చాకలికొండ గ్రామంలో వెలసియున్న శ్రీ పోతు లూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ మౌళిక వసతుల కల్పనకు శ్రీఅంజనాద్రి పీఠం చైర్మెన్ జక్కం శ్రీనివాసులురెడ్డి, శ్రీకృష్ణజనార్ధన అనంత స్వామిలు లక్షరూపాయలు విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ అంజ నాద్రి పీఠానికి రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయికి గుర్తింపు పొందిందని ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఇచ్చిందన్నారు. అంజనాద్రి పీఠం ద్వారా చేస్తున్న సేవా కార్యక్ర మాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం అభినందనీయమన్నారు. చాకలికొండ గ్రామంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి త్వరలో నూతన కమిటీని ఏర్పాటు చేసి ఆలయ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. నూతన కమిటీలో ఆసక్తి కలిగిన వారు చేరవచ్చన్నారు. భక్తులు, గ్రామస్తులు ఆలయ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.



## విద్యార్థుల భవిషతకే అంకితమైన ఉపాధ్యాయుడు





**వింజమూరు, ఆగస్ట్25ప్రభాతవార్త:** విద్యార్ధుల భవిష్యత్తే లక్ష్యంగా , వృత్తే పరమావధిగా విద్యార్థుల భవితకు అంకితమై పనిచేస్తున్న ఉపాధ్యాయుడు దేగా శ్రీనివాసులు . ఉపాధ్యాయుడిగా 1995లో బుక్కాపురం ఎస్సీ కాలనీలో చేరి నాటి సమయంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య లేకపోవడంతో గ్రామస్తులతో పలు దపాలు మాట్లాడి కాలనీలోని విద్యార్థులందరిని స్కూలు పంపాలని తల్లిదండ్రులను ఒప్పించి పాఠశాల మూత పడకుండా విద్యార్థుల సంఖ్యను పెంచి విద్యాబోధనలు అందించి ఆనాడు తల్లిదండ్రులచే ప్రశంసలు అందుకున్నాడు. మండలస్థాయిలో జరిగే ప్రతిభా పరిక్షలకు తాను పనిచేస్తున్న పాఠశాలల నుండి విద్యార్థులను తయారు చేసి వారు ప్రతిభ కనపరిచేలా చేస్తున్నాడు. అదే పాఠశాలలో 8సంవత్సరాలుగా విద్యాబోధనలు అందించి అనంతరం శంఖవరం పాఠశాలకు బదిలీపై వెళ్ళి అక్కడ కూడా విద్యార్థులను మండల స్థాయి, జిల్లా స్థాయి పోటీ పరిక్షల్లో పాల్గొనేలా తయారు చేశారు. ఎక్కడ పనిచేసినా విద్యార్థులకు ప్రోత్సాహమందిస్తూ విద్యాపరంగా వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ తోటి ఉపాధ్యాయులతో సన్నిహితంగా మెలుగుతూ అందరిలో ఒకడి గా నిలిచాడు. తాను బోధిస్తున్న ఇంగ్లీషులో విద్యార్థులు మెళుకువలు నేర్పిస్తూ అందరికంటే గొప్పగా విద్యార్థులు ఉండాలని కృషి చేస్తున్నాడు. ఎన్ఎంఎంఎస్ నియోజకవర్గ స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ఇంగ్లీషులో 90మార్కులకు పైగా సాధించిన వారికి బహుమతులను తన సొంత నిధులతో అందజేశారు. 2017-18 సంవత్సరంలో జిల్లా స్థాయిలో సర్వేపల్లి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నుండి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును పొందారు. పేద విద్యార్థులకు అంకితభావంతో విద్యాబోధన చేయడంతోపాటు వారికి అవసరమైన నోట్‌పుస్తకాలు, బ్యాగులు, షూస్ ఇలా ఎన్నో అవసరాలను తీరుస్తూ ముందుకు సాగుతున్నాడు.

## భాధ్యతల స్వీకరించిన ఎస్ఐ



**జలదంకి, ఆగస్ట్25, ప్రభాతవార్త:** జలదంకి నూతన ఎస్ఐ సయ్యద్ లతీఫున్నీషా ఆదివారం భాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు చిన్నబజార్ నుంచిఈమె ఇక్కడికి బదిలి అయ్యారు. జలదంకిలో పనిచేస్తున్న ఆదిలక్ష్మి నెల్లూరుకు ట్రాన్స్ ఫర్ అయింది. ఈసందర్భంగ ఎస్ఐను సిబ్బంది అభినం దించారు. మండలంలో అందరి సహకారంలో పారదర్శకంగ విధులు నిర్వ హిస్తానని తెలిపారు. శాంతి బద్రతలపై ప్రత్యేక దృష్టిమరల్చి పనిచేస్తామని చెప్పారు.

## అపుస్మా జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక

### -జిల్లా అధ్యక్షులుగా నేలనూతల శ్రీధర్ ఏకగ్రీవ ఎన్నిక



**నెల్లూరు, ఆగస్టు25 ప్రభాతవార్త-విద్య** ఆదివారం నగరంలోని స్దానిక ఏసీనగర్ వివేకానంద పాఠశాలలో అపుస్మా జిల్లా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో బాగంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేయగా జిల్లా అధ్యక్షులుగా బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన నేలనూతల శ్రీధర్ ఎన్నిక కాగా, కార్యదర్శిగా ఆత్మకూరుకు చెందిన రామ్మెహన్‌రెడ్డి, జిల్లా కోశాధికారిగా కృష్ణారావు, ఉపాధ్యక్షులుగా వెంకటాద్రి, జిల్లా సహాయ కార్యదరి ్శగా అంకిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా శివకుమార్, హరిబాబులను సబ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల పరిశీలకులుగా జోనల్ అధ్యక్షులు సుబ్బారావు, వ్యవహరించగా, రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు నేతాజీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్బంగా అపుస్మా జిల్లా అధ్యక్షునిగా ఎని న్నికైన నేలనూతల శ్రీధర్ మాట్లాడుతు గత రెండున్నర సంవత్సరాల నుండి తాము అపుస్మా జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తూ అనేక సమస్యల సాధనకోసం కృషిచేశామన్నారు. మరెన్నో సమస్యల సాధనలో విజయం సాధించామని పేర్కొన్నారు. ప్రస్తుతం మళీఆయనకు అధ్యక్షునిగా అవకాశం కల్పించిన అపుస్మా కరస్పాండెంట్స్‌కు ధన్యవాదాలు తెలిపారు. గతంలోకంటే మెరుగా బడ్జెట పాఠశాలల అభివృద్ధికి పాటుపడతామని హామీ ఇచ్చారు. సుమారు 7000 వేల మందితో కూడిన తమ అపుస్మా రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత బలంగా ఉన్న సంస్దగా పేరు గాంచిందన్నారు. సమస్యల సాదనకై అలుపెరుగని పోరాటాలు సాగించిన ఘనత తమ అసోసియేషన్‌కే దక్కుతుందన్నారు. అలాగే ప్రతి ఒక్కరు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఒక్కో విద్యార్దికి సుమారు 70వేల వరకు సంవత్సరానికి ఖర్చుచేస్తుందని, అయితే తమ బడ్జెట్ పాఠశాలల్లో కేవలం 15 వేల కంటే తక్కువ ఫీజులతో విద్యార్దులకు నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నామన్నారు. ఫలితాల సాధనలోకూడా తమ పాఠశాలలు నూటికి నూరుశాతం ఫలితాలను సాధిస్తున్నాయని గుర్తుచేశారు. రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ తమ పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే తమ బడ్జెట్ పాఠశాలలను కూడా ఓ పారిశ్రామిక రంగంగా పరిగణలోకి తీసుకుని తమకు కూడా రాయితీలు ప్రకటించటం ద్వారా విద్యావ్యవస్ద మరింత పటిష్టమౌ తుం దన్నారు. అ అంశంపై త్వరలో మంత్రిని కలిసి వినతి పత్రం ఇవ్వనున్నామన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. జిల్లాలోని పాఠశాలల కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

## ఉత్సాహంగా జెనెక్స్‌విజన్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు



**నెల్లూరు, ఆగస్టు25 ప్రభాతవార్త-విద్య** ఆదివారం నగరంలోని స్దానిక కేవిఆర్ సెంటర్‌లోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో జెనెక్స్ విజన్ డిగ్రీ కళాశాల వార్షికోత్స వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిధులుగా విద్యాసంస్దల డైరెక్టర్స్ పి.కొండలరావు, ఎన్.వెంగళరెడ్డి, ఏ.నరసింహారెడ్డి, విజ యరామిరెడ్డి, జ్యోతిరెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సిఎంఏ కోర్సుల్లో జాతీయస్దాయిలో ర్యాంకులు సాదించి , డిగ్రీ లో యూనివర్సిటీస్దాయిలో ర్యాంకులు సాధించి, ఉద్యోగాలకు ఎంపికైన 153మంది సంస్ద విద్యార్దులను వారి తల్లిదండ్రు లను ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్బంగా విద్యాసంస్దల డైరెక్టర్స్ మాట్లాడుతు పి.కొండలరావు, ఎన్.వెంగళరెడ్డిలు మాట్లా డుతు తమ విద్యాసంస్దల్లో విద్యార్దులకు విద్యతో పాటూ నైతిక విలువలు, సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనటం వంటి అంశాలపై కూడా శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. విద్యారంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మారు ్పలకు అనుగుణంగా అధునాతన పద్దతలను వినియోగించి విద్యాబోధన చేయటం జరురగుతుందన్నారు. విద్యార్దుల ఉజ్వల భవిష్యత్ కోసం సిఆర్‌టి టీంను ఏర్పా టుచేసి ఉద్యోగ ఎంపికలను నిర్వహించటం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పించటం జరుగుతుంద న్నారు. విద్యార్దుల, వారి తల్లిదండ్రుల నమ్మకాన్ని తాము నిలబెట్టు కున్నందుకు గర్వపడుతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్బంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ ఎం.వెంకటేశ్వరబాబు, ప్రిన్సిపాల్ జే.అనిల్‌కుమార్, పిజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌తేజ, యేసురత్నం, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది

## రానున్న భవిష్యత్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే !



**ప్రజలకు నష్టం కలిగించే పనులు చేస్తే నిలదీయాలి !!**
**కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి**

**కావలి, ఆగస్టు 25 ప్రభాతవార్త** ప్రజలను మభ్య పెట్టి మోసపూరితమైన దుష్ప్రచారాలు చేసి హామీలు ఇవ్వడంతో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడిప్పుడే ప్రజలు తాము పొరపాటు చేశామని అర్థం చేసుకుంటున్నారని రానున్న భవిష్యత్ వైసిపిదేనని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని ఆర్ఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం నియోజకవర్గంలోని వైసిపి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, జెడ్పీటీసీ సభ్యులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో అధికారం మనదేనన్నారు. సింగిల్ పార్టీగా అత్యధిక ఓట్ల శాతం మనకే ఎక్కువన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. అండగా నిలుస్తానన్నారు. టిడిపి నాయకులకు భయపడకుండా అభివృద్ధి పనులను ప్రోత్సహించాలన్నారు. ప్రజలకు నష్టం కలిగించే పనులు చేస్తే నిలదీయాలని వైసిపి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కావలి నియోజకవర్గంలో 98 శాతం సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపి లు, జెడ్పీటీసీలు వైసిపి పార్టీకి చెందిన వారేనన్నారు. మీరంతా నిత్యం ప్రజల్లోనే వుంటూ ప్రజల సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. గతంలో కావలి ఎమ్మెల్యేగా పని చేసిన వారెవరూ కూడా చిరు ఉద్యోగుల్ని తొలగించి వారి కుటుంబాలకు జీవనోపాధి కోల్పోయేలా చేసి వారి కడుపు కొట్టిన చరిత్ర లేదన్నారు. అయితే ఇప్పుడు కావలిలో టిడిపి ఎమ్మెల్యే దగుమాటి ఆ పని చేస్తుండటం చాలా దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి నుంచి టిడిపిలోకి వెళ్లిన కొందరు వ్యక్తులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నా రన్నారు. వైసిపి కార్యకర్తలు, సానుభూతిపరులపై దాడులకు కూడా పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా సోషల్ మీడియాలో అభూతకల్పనలతో కూడిన విష ప్రచారాలు ఒక బ్యాచ్ చేస్తుందని మండిపడ్డారు. అందరి సంగతి సమయం వచ్చినప్పుడు ప్రజలే తగిన బుద్ది చెబుతారని ఆయన హెచ్చరికలు చేశారు. కావలి నియోజకవర్గంలో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న వారు భవిష్యత్‌లో తీవ్ర పర్యవసనాలు అనుభవించడానికి కూడా సిద్దంగా వుండాలని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. గెలిచిన నాయకులపై వత్తిడి తీసుకొచ్చి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు పాటుపడాలన్నారు. గ్రామాలలో వసతులు, గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే దగుమాటి కృషి చేయాలని ఆయన కోరారు. వాస్తవాలను వున్నది వున్నట్లుగా మాట్లాడింది మాట్లాడినట్లుగా రాసే వారే నిజమైన విలేకర్లు అని ప్రతాప్‌రెడ్డి తెలిపారు. కొంతమంది యుట్యూబ్ ఛానల్స్ పోకడలపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపిటిసిలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపిపిలు, నాయకులు వివిధ అంశాలపై అభిప్రాయాలను ఎమ్మెల్యేకి తెలియజేశారు.